# కర్నూలు । నంద్యాల
# వార్త

14 జూన్ 2025 | శనివారం | పేజీలు 4


## ఒలంపిక్ రన్ ను విజయవంతం చేయండి. ..



**: ఒలింపిక్ సంఘం చైర్మన్ కెయి ప్రభాకర్ పిలుపు**

**కర్నూల్ హాస్పిటల్ జూన్ 13 ప్రభాతవార్త :**
జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగే అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మాజీ మంత్రివర్యులు కేఈ ప్రభాకర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న కేఈ ప్లాజా లో కఒలింపిక్ కమిటీ , క్రీడా సంఘాల సమావేశంలో జరిగింది కె యి ప్రభాకర్ ఒలిపింక్ పరుగు విజయవంతం గా నిర్వహిచేందుకు నిర్వహణ ఏర్పాట్ల పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఒలంపిక్ పరుగును కర్నూల్ నగర వీధుల్లో వైభవంగా ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని అదే తరహాలోనే ఈనెల 23వ తేదీన జరిగే ఒలంపిక్ పరుగులో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. పోటీల నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను అదేవిధంగా పరుగును విజయవంతంగా చేసేందుకు క్రీడా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు కె యి జగదీష్ కుమార్, కార్యదర్శి జి శ్రీనివాసులు, సీఈఓ పి విజయ్ కుమార్, హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి రుద్రా రెడ్డి, కరాటే సంఘం కార్యదర్శి ఆరిఫ్, టైక్వాండో అసోసియేషన్ ఇంచార్జ్ సతీష్ కుమార్, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, శివకుమార్ వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

## కుందూ, యేటి ఇసుక యథేచ్ఛగా తరలింపు..!

**– ప్రభుత్వ ఖజానాకు గండి–ప్రైవేటుకు ఆదాయం**



**నంద్యాల, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**
బహిరంగంగానే అక్రమంగా ఇసుక తరలిస్తున్నా ఎవరు అడ్డుకోకపోవడాన్ని ప్రజలు చర్చించుకుంటున్నారు. నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలంలోని సంతజూటూరు, బండిఆత్మకూరు గ్రామా వెంట కుందూ, యేటి వెంట ఉన్న ఇసుకను యథేచ్ఛగా యంత్రాలు వినియోగించి కాలసిన చోటకి తరలించి సోమ్ముచేసుకుంటున్నారు. ట్రాక్టరుకు రేటును నిర్ణయించి అక్రమంగా రవాణా చేసి సొమ్ముచేసుకుంటున్నారు. అక్రమదందా విషయం తెలిసినా చర్యలు తీసుకోవల్సిన వారు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అయితే అధికారికంగా అనుమతులు ఉన్నాయా అన్నది ప్రశ్నగానే మారింది. అధికారుల తీరువల్లే ప్రకృతి వనరులు కొందరికి లాభసాటిగా మారాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి అధికారుల కన్నుగప్పి యథేచ్ఛగా తరలిస్తూ అక్రమార్జన చేస్తున్నారు. అయితే ఇలాంటివారిపై అధికారులు ఎలాంటిచర్యలు తీసుకుంటారన్నది చర్చినీయాంశమైంది. విజిలెన్సు అధికారులు దాడులు నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోనికి వచ్చే అవకాశముంది.

## రోడ్డు ఎక్కడకు పోయింది.. సారూ..!

- ప్రారంభించిన రెండు రోజులకే కనిపించని తారురోడ్డు
- వానచినుకులకే రోడ్డు మాయం
- కోట్లాది రూపాయలు వర్షపు నీటిపాలు
- కాంట్రాక్టర్ల అవినీతికి రుజువుగా నిలిచిన తారురోడ్డు
- చర్యలు తీసుకోండయ్యా స్వామి





**ప్యాపిలి జూన్13 ప్రభాతవార్త :**
కోట్లాది రూపాయల నిధులతో నిర్మించిన రోడ్లు మాయం అవుతున్నాయి. పది కాలాల పాటు ఉండాల్సిన రోడ్లు ప్రారంభించిన రెండు రోజులకే కనిపించడం లేదు. రోడ్డు ఎక్కడ పోయిందని చూస్తే రాత్రి కురిసిన వాన చినుకులకు రోడ్డు పోయిందంటే నమ్మబుద్ధి కావడం లేదు కదా..ఇది నిజమండీ బాబు..ప్యాపిలి మండలంలో చిన్నపూజర్ల నుండి గుండాల వరకు మూడు కోట్ల 80లక్షల రూపాయలతో వేసిన రోడ్డు కనిపించడం లేదని ప్రజలు తెలిపారు. ఏమి జరిగిందని విచారిస్తే రాత్రి కురిసిన వర్షానికి పది మీటర్ల మేరకు కొట్టుకొని పోయిందని తెలిసి ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశరెడ్డి ప్రారంభించిన తారురోడ్డు పోయిందా అని చమత్కరిస్తున్నారు. చిన్నపూజల నుండి గుండాల వరకు తారురోడ్డు వర్షానికి కొట్టుకొని పోవడం వల్ల మూడు కోట్ల 80 లక్షల రూపాయలు వాన పాలు అయ్యాయి. కాంట్రాక్టర్ చేతివాటం వల్ల నాసిరకంగా నిర్మించిన రోడ్డు వాన చినుకులకు కొట్టుకొని పోయిందని ప్రజలు చెపుతున్నారు.వానలు వస్తే రోడ్లు పోవా అని మండల పంచాయితీ రాజ్ అధికారి చెప్పడం విశేషం. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల అవినీతి, అధికారుల కక్కుర్తి వల్లనే రోడ్లు నాసిరకంగా నిర్మించడంతో మూడునాళ్ళ ముచ్చటగా మారుతున్నాయి. ఇప్పటికైన ఉన్నతాధికారులు రోడ్డును పరిశీలించి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు...

## కారు మూడు బైక్‌లకు ఢీ..!

**– మహిళా మృతి 6 మందికి తీవ్ర గాయాలు**

**ఆళ్లగడ్డ, జూన్ 13, ప్రభాతవార్తః**
ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామ సమీపంలో జాతీయరహదారిపై శుక్రవారం కారు మూడు బైక్‌లను ఢీకొట్టగా ఒక మహిళ మృతి 6 మంది తీవ్రంగా గాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన టిఎస్–10ఈడబ్ల్యుయు3385 నంబర్ గల కారు కడప వైపు వెళ్తున్న క్రమంలో నల్లగట్ల గ్రామ సమీపంలో మూడు బైకులను వెనకవైపు నుండి ఢీకొనడంతో ఈప్రమాదం సంబవించింది. నందిని (18) అనే యువతి మృతిచెందగా, మరో 6 మంది వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారు బైకులపై ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకునే చిరు వ్యాపారులు, పొట్టకూటికోసం వెళ్తుండగా ఈప్రమాదం సంభవించింది. ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## క్రాంతినగర్ ఎపి మోడల్‌స్కూల్‌లో
## క్షణం క్షణం.. భయం భయం..!

**– శిథిలావస్థకు చేరిన భవనాల్లో అభద్రత నడుమ సాగుతున్న చదువులు**





**నంద్యాల, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**
జిల్లా కేంద్రమైన నంద్యాల క్రాంతినగర్‌లోని ఏపి మోడల్ స్కూల్‌లో భవనాలు శిథిలావస్థకు చేరుకుని పెచ్చులూడుతుండటంతో అక్కడ చదివే విద్యార్థుల పరిస్థితి క్షణం క్షణం–భయం భయంగా మారింది. అయితే ప్రస్తుతం 6వతరగతిలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. సుమారు 600మంది విద్యార్థులున్నా పాఠశాల శిథిలావస్థకు చేరిన కొనసాగిస్తుం డటంతో విద్యార్థులు అభద్రత నడుమ చదువును కొనసాగిస్తున్నారు. భవనం కాలం చెల్లిందని ఇంజనీర్లు జిల్లా కలెక్టరుకు నివేదించినా ఈ భవనాల్లో విద్యాసంవత్సరాన్ని కొనసాగిస్తుండటం గమనార్హం. ఊహించని పరిణామాలు చోటుచేసుకోకముందే ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుందని పలువురు సూచిస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలను ప్రత్యామ్నాయంగా ఇతర ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేయాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదకరమైన భవనాల మధ్య చదువులు సాగించడం కష్టంకావడతో చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్వల్పవర్షానికే గదుల్లోకి నీరు చేరితే భారీవర్షాలు కురిస్తే పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టరుకు సమాచారం ఇవ్వగా స్పందించలేదు. సంబంధిత విద్యాశాఖ వారికి తెలిపినప్పటికి స్పందన కరువైంది. భద్రత ఉన్న చోటికి పాఠశాలను ఎందుకు మార్చలేదో ఎంఇఓ, డిఇఓలు స్పష్టం చేయాల్సి ఉంది. విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడకుండ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు సూచిస్తున్నారు.

## ఈనెల 14 న యోగా ప్రదర్శనలు..

**: 6149 వేదికల్లో యోగా కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**



**కర్నూలు, జూన్ 13, ప్రభాతవార్త. :**
యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గుర్తించిన అన్ని వేదికల్లో ఈనెల 14న యోగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు పి. రంజిత్ బాషా పేర్కొన్నారు.. శుక్రవారం యోగాంధ్ర నిర్వహణపై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు,మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ శనివారం ఉదయం 07 గంటలకు జిల్లా వ్యాప్తంగా 6,149 వేదిక ల్లో నిర్వహించే యోగా ప్రదర్శనలు నిర్వహించాలని, ఆ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేదికల వద్ద యోగా మ్యాట్లు, త్రాగునీరు, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు,విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, ఆన్లైన్ లో నమోదు చేసుకున్న యోగా ఔత్సాహికులు, యోగా శిక్షకులు చురుగ్గా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో ఇంతవరకు యోగాంధ్ర కార్యక్రమం లో పాల్గొనేందుకు 10,91, 993 మంది తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి మండల స్పెషల్ ఆఫీసర్ తో పాటు మెడికల్ ఆఫీసర్, ఆయుష్ డాక్టర్లను నియమించామని,వీరు యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్, జడ్పి సీఈవో నాసర రెడ్డి, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట..



**– ప్రతిఒక్కరూ చదువుకోవాలి.. ప్రతిఒక్కరూ ఎదగాలి**
**– టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పిలుపు**

**ఆలూరు, జూన్13, ప్రభాతవార్త;**
రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రతిఒక్కరూ చదువుకుని ప్రతిఒక్కరూ ఎదగాలని టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ మెయిన్ స్కూల్‌లో ప్రభుత్వం పంపిణీ చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను ఆయన విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. విద్యారంగ అభివృద్ధికి వేలాది కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందన్నారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, పుస్తకాలు, షూష్, యూనిఫాం అన్నింటినీ ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలూరు టీడీపీ మండల కన్వీనర్ అశోక్, సీనియర్ నాయకులు నరసప్ప, రామాంజినేయులు, ఉగాది రాము, గోపాల్, పాఠశాల హెచ్‌ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

**– అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం బాధాకరం**
**– సంతాపం తెలియజేసిన టీడీపీ ఇన్‌చార్జి**

గత గురువారం అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో 265 మంది మృతిచెందడం బాధాకరమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కూడా ప్రమాదంలో మరణించడం బాధాకరమని ఆయన వాపోయారు. వారి ఆత్మకు శాంతికలగాలని ప్రార్థించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృత్తంగాకుండా కేంద్రం చర్యలు తీసుకోవాలన్నారు. బాధితా కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## తల్లివందనం పథకానికి షరతులు పెట్టడం తగదు

**– భూమా కిశోర్‌రెడ్డి**

**ఆళ్లగడ్డ, జూన్ 13, ప్రభాతవార్తః**
తల్లికి వందనం పథకానికి కూటమి ప్రభుత్వం షరతులు పెట్టడం తగదని ఆళ్లగడ్డ తాలూక వైసీపీ నాయకులు భూమా కిశోర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తమ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా సంబరాలుచేసుకుంటుందని ప్రజలకు ఏమిచేశారని సంబరాలు చేసుకుంటున్నారో వివరించాలని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామిలను పూర్తిచేశామని మీడియాలో ఇంటర్వ్యూలో చెబుతున్నారని అమలుచేయకుండా ఇలా చెప్పడం ప్రజలను నేరుగా మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామిల్లోని 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అన్నదాన సుఖీభవ, ఉచిత బస్సు, ప్రతి మహిళకు రూ.1500ల పథకాలు ఎప్పుడు అమలు చేస్తారో తెలపాలన్నారు. ఎన్నికల్లో సమయంలో షరతులు లేకుండా తల్లికి వందనం ఇస్తామని చెప్పి ఇప్పుడు షరతులతో ఆ పథకాన్ని అమలుచేయడం మాటతప్పడమే అన్నారు. ఉచిత సిలిండర్లు ఎంతమందికి ఇచ్చారో అర్థం కావడం లేదని ఇంటింటికి రేషన్ పథకాన్ని నీరుగార్చారన్నారు. కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ అమలులో పనిచేస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో సహజ వనరులు ఎమ్మెల్యేలకు ఏటిఎంలుగా మారాయన్నారు. ఆళ్లగడ్డ విషయానికి సంవత్సరానికి 5 వేలు ఉద్యోగాలు ఇస్తామని ఎమ్మెల్యే చెప్పారని ఇప్పటి వరకు ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో తెలపాలన్నారు. చిరు వ్యాపారులకు గేట్లు వసూలు చేయమని చెప్పి గెలిచిన తరువాత గేట్ల పేరుతో విచ్చలవిడిగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమాషూటింగ్‌లతో బిజి అయిపోయారని తమ ప్రభుత్వాన్ని ఒకటే డిమాండ్ చేస్తున్నామని షరతులు లేకుండా పథకాలు అమలుచేయాలని ఎన్నికల హామిలను పూర్తిస్థాయిలో నేరవేర్చాలని ఆయన తెలిపారు.




## ఎపిలో నెలాఖరులోగా సచివాలయ ఉద్యోగుల బదిలీలు

**నంద్యాల, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**
ఎపిలోని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలను ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని రాష్ట్రప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఈనెల 31నాటికి ఐదు సంవత్సరాలు ఒకే చోట పనిచేసిన వారికి తప్పనిసరిగా స్థానచలనం ఉంటుందని, సొంతమండలాల్లో పోస్టింగ్ ఉండదని స్పష్టంచేసింది. భార్యభర్తలు ఉద్యోగులైతే ఒకే చోట దగ్గరలోని సచివాలయంలో అవకాశం కల్పిస్తారు. విధుల రేషనలైజేషన్ తర్వాత మిగిలిన ఉద్యోగులను డెప్యుటేషన్‌పై ఇతర శాఖలకు పంపనుంది.

## నంద్యాల నడిగడ్డలో మురుగునీటి కాలువలను పరిశీలించిన కమిషనర్

**నంద్యాల, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల మున్సిపాల్టీ పరిధిలోని పాతపట్టణ నడిగడ్డ ఏరియాలో శుక్రవారం నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న మురుగునీటి కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు పారిశుద్ధ్యంపై ఆయన పలు సూచనలు అందజేశారు. అలాగే శానిటరీ సెక్రటరీలకు, పారిశుద్ధ్యకార్మికులకు సూచనలు అందించారు. శుక్రవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా ఆర్‌పిలు,సిఓలు, మెప్మాసిబ్బందితో పలు అంశాలపై కమిషనర్ చర్చించారు.



# ప్రముఖ విద్యాసంస్థల అధినేత పుల్యాల రామచంద్రారెడ్డి అకస్మిక మృతి

- శోకసంద్రంలో కుటుంబసభ్యులు బంధువులు విద్యాసంస్థల నేతలు
- పుల్యాల పార్థివదేహానికి పూలమాలువేసి నివాళ్ళుఅర్పించిన నేతలు
- ఏపి వైఎస్ఆర్ యువజనవిభాగం వర్కింగ్ ప్రసిడెండ్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి







**పగిడ్యాల జూన్ 13,ప్రభాతవార్త:** ప్రముఖ విద్యాసంస్థల అధినేత పుల్యాల రామచంద్రారెడ్డి (51) అనారోగ్యకారణంగా కర్నూలులో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మృతి చెందిన వార్త తెలియగానే కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. బందుమిత్రులు విద్యాసంస్థల అధినేతలు ఆసంస్థలలో విద్యను అభ్యషిస్తున్న విద్యార్థులు విచారం వ్యక్తం చేశారు. పుల్యాల వంశస్థులరు పగిడ్యాల మండలంలో రాజకీయ నేపథ్యం కలదు. రామచంద్రారెడ్డి తండ్రి కీ.శే.పుల్యాల శేషిరెడ్డి పగిడ్యాలకు సర్పంచ్‌గా కొనసాగారు. అయన సోదరుడు పుల్యాల నాగిరెడ్డి జెడ్పీటిసిగా పనిచేశారు. ఆయన వదిన పుల్యాల దివ్య ఎంపిపిగా పనిచేశారు. జెడ్పీటిసిగా కొనసాగుతున్నారు. పుల్యాల వంశస్తులు అన్నిరంగాలలో రాణిస్తూ మంచితనానికి మారుపేరుగాగుర్తింపుకలదు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సన్నచిన్నకారు రైతు కుంటుంబా లలో చదువకున్న విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నందికొట్కూరురులో నంది జూనియర్ కళాశాల, బసిరెడ్డి డిగ్రీ కళాశాల, విద్యావికాస్, కర్నూలులో ఆర్‌సి రెడ్డి డిగ్రీ కళాశాలల స్థాపించి మిత్రబృందంతో విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తున్నారు. విద్యాసంస్థల ద్వారా జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చుకొన్నారు. ఈ నేపథ్యంలో కొంత కాలంగా అనారోగ్యానికి గురికావడంతో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందారు. కోలుకుంటున్నారు అని అందరు అనుకొంటున్న నేపథ్యంతో శుక్రవారం అకస్మికంగా మృతి చెందడంతో అందరు దిగ్భ్రాంతికి గురిఅయ్యారు. మృతి చెందిన సమాచారం తెలియంతో విద్యాసంస్థల అధినేతలు పుల్యాల రామచంద్రారెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలువేసి ఘనంగానివాళ్ళుఅర్పించారు. సమాచారం తెలియడంతో ఏపి వైఎస్ఆర్‌సిపి యువజనవిభాగం వర్కింగ్ ప్రసిడెంటు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మండల కేంద్రమైన పగిడ్యాలలోని పుల్యాల స్వగృహం చేరుకుని పుల్యాల రామచంద్రారెడ్డి పార్థివదేహాని పూలమాలువేసి నివాళ్ళుఅరి ్పంచారు. రామ చంద్రారెడ్డి సోదరుడు మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, వదిన జెడ్పీటిసి పుల్యాల దివ్య, రామచంద్రారెడ్డి భార్య శ్రవంతి, కూతుళ్ళు హని, నోని ఆయన సోదరి హరిత, భావమర్థి రమేష్‌రెడ్డి, ఓదార్చారు. రాచంద్రారెడ్డి మృతి విద్యాసంస్థలకు తీరనిలోటని, ఆయనమృతి తనను కలిచివేసిందన్నారు. మృతికి సంతాపంతో పాటు కుటుంబసభ్యులకు తమ ప్రగాఢనాసుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు సాయిరాం కళాశాలల అధినేత సుధాకరెడ్డి, నందికళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, శ్లోకా కరస్పాండెంటు శ్రీధర్‌రెడ్డి, రాయలసీమ యూనివర్షిటీ ప్రైవేటు డిగ్రీకళాశాల ప్రసిడెంటు తుగ్గలి వెంకటరెడ్డి, జెడ్పీటిసిలు కరీమున్నీషా, అక్తర్, బంగ్లా జెడ్పీటిసి జదీశ్వరెడ్డి, మిడుతూరు ఎంపిపి శివనాగిరెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మెన్ దాసి సుధాకరెడ్డి, పగిడ్యాల మండల ఉపాధ్యక్షులు పల్లె అరుణమ్మ, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, మాల మహానాడు నాయకులు డాక్టర్ రాజు, గ్రామపెద్దలు రాజకీయ పార్టీలకు అతీతంగా వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం తల్లికివందనం అమలు చేస్తున్నాం

- జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు
- సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జిల్లాతెదేపా నాయకులుసుబ్బరాయుడు



**వెల్దుర్తి, జూన్13, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తల్లికివందనం పథకాన్ని తెదేపా ప్రభుత్వం అమలు చేస్తున్నామని జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు అన్నారు. మండలంలోని బొమ్మిరెడ్డిపల్లిలో శుక్రవారం సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఏపి సిఎం నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి విద్యార్థులు, తల్లితండ్రులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల12న రాష్ట్ర వ్యాప్తంగా తల్లికివందనం పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖమంత్రి నారాలోకేష్‌ల చేతుల మీదుగా ప్రారంభించారన్నారు. మరెన్నో సూపర్‌సిక్స్ పథకాలు త ్వరలోనే అమలు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.13వేల రుపాయలు తమ బ్యాంక్ ఖాతాల్లో పడినట్లు తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ ఇలాంటి ముఖ్యమంత్రిని తాము మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శైలజ సుబ్బరాయుడు, డీలర్ శీను, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా కృష్ణానదిలో బోటులు నడిపితే కఠిన చర్యలు



**కొత్తపల్లె, జూన్ 13, ప్రభాతవార్త:** ప్రభుత్వ అనుమతులు లేకుండా కృష్ణానదిలో బోట్లలో ప్రయాణికులనుచేరవేస్తే కఠిన చర్యలు తప్పవని కొత్తపల్లి తహశీల్దార్ ఉమా రాణి బోట్ల నిర్వాహకులను హెచ్చరించారు. ఆమె శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం నందు బోట్ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈసమావేశంలో ఆమె మాట్లాడుతూ కృష్ణానదిలో బోట్‌లు తిప్పుతున్న నిర్వాహకులకు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను బోట్‌లో ఎక్కించరాదన్నారు. ప్రతి ప్రయాణికునికి తప్పనిసరిగా లైఫ్‌జాకెట్ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా బోట్లు నడిపితే లైసెన్స్ రద్దుచేస్తామన్నారు. సంబంధిత అధికారుల నుంచి బోట్లకు పరిమిషన్‌ఉండాలన్నారు. బోట్ నిర్వాహకులు ఇన్సురెన్స్ క్లైమ్ చేసుకోవాలన్నారు. సిందేశ్వరం, సంగమేశ్వరం పరిసర ప్రాంతాల్లో ఉన ్న కృష్ణానది నుంచి తెలంగాణ రాష్ట్రం తీసుకెళ్తున్న ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోరాదన్నారు. బోట్ల నిర్వాహకులు పాటించాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ అరుణ, పెద్దన్న, విఆర్వో వేణుగోపాల్ బోట్ల నిరా ్వహకులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి ఎఎస్ఈ-2025 పరీక్షల ఫలితాలు విడుదల

**కర్నూలు విద్య, జూన్ 13,ప్రభాతవార్తః** ఎస్ఎస్‌సి ఎఎస్ఈ-2025 పరీక్షల ఫలితాలు ఏపీ సెకండరీ బోర్డ్ యొక్క అధికారిక వెబ్ సైట్ డబ్ల్యుడబ్ల్యు.బిఎస్ఈ.ఏపీ.జిఓవి.ఇన్‌లో హోస్ట్ చేయబడినట్లు విద్యార్థులు, తలి ్లదండ్రులు, ఉపాధ్యాయులు గమనించాలని జిల్లా విద్యాశాఖాధికారులు తెలిపారు. కర్నూలు జిల్లాలో 8,885 మంది బాలురు, 4,746 బాలికలు మొత్తం 13,631 మంది పరీక్షలు రాయగా 6,171 మంది బాలురు, 3,654 మంంది బాలికలు మొత్తం 9,825 మంది ఉత్తీర్ణత సాధించి 72.08శాతం సాధించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కొరకు అన్‌లైన్‌లో 13-06-2025 నుండి 19-06-2025 రాత్రి 11 గంటల వరకు ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అఫ్‌లైన్ మాన్యువల్ అప్లికేషన్‌ల యొక్క మునుపతి ప్రక్రియ తొలగించబడిందన్నారు. అన్ని రుసుం చెల్లింపులు అన్‌లైన్ అప్లికేషన్‌లో మాత్రమే చెల్లించబడతాయని పూరించిన తర్వాత అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యు.బిఎస్ఈ.ఏపీ.జిఓవి.ఇన్ నుండి యాక్సెస్ చేయవచ్చున్నారు. ఎట్టిపరిస్థితుల్లో సిఫ్ఎంఎస్ సిటిజన్ చలాన్ ద్వారా ఫీజు చెల్లింపులు జరగవన్నారు.

# విద్యార్థుల భద్రత, శ్రేయస్సు లక్ష్యంగా డ్రైవర్లకు అవగాహన



**నంద్యాల, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థుల రోజు వారీ ప్రయాణంలో భద్రత, శ్రేయస్సును లక్ష్యంగా పెట్టుకోవాలని సూచిస్తూ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. శుక్రవారం రోడ్ ట్రాన్స్‌పోర్టు అధికారులు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నంద్యాల ఆర్‌జిఎం కళాశాలలో రోడ్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ట్రాఫిక్ సిఐ మల్లికార్జునగుప్తా మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. సుమారు 200మంది పాఠశాలలు, కళాశాలల బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించామన్నారు. పిల్లలను తీసుకువెళ్లే సమయంలో పాటించవలసిన నియమనిబంధనలు వివరించారు. మెరుగైన భద్రత, పర్యవేక్షణ కోసం అన్ని విద్యాసంస్థల బస్సుల్లో సిసిటివిలు, డాష్‌కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటుచేసుకోవడం వంటి అంశాలపై చర్చించి స్పష్టత ఇచ్చామన్నారు. విద్యార్థుల రవాణా సమయంలో నియమనిబంధనలు పాటించడంతో పాటు అతివేగం, రద్దీని నివారించాలని డ్రైవర్లకు సూచించారు. బస్సుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండ పర్మిట్, పొల్యూషన్ లాంటి ధృవీకరణ పత్రాలను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. డ్రైవర్లు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి కాలక్రమేణ వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. డ్రైవింగ్‌కు అనుమతించబడిన వయసు పరిమితిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ పద్ధతులను ప్రోత్సహించడంతో పాటు అవగాహన కల్పించామని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ట్రాన్స్‌పోర్టు అధికారి ఐశ్వర్యరెడ్డి, మోటారువెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, ట్రాఫిక్ సిఐ మల్లికార్జునగుప్తా, 200మంది డ్రైవర్లు పాల్గొన్నారు.



# అన్నదాత సుఖీభవకు ఈకేవైసి తప్పనిసరి-మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష



**వెల్దుర్తి, జూన్13, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో రైతులకు అందుతున్న పిఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకాలకు ఈకేవైసి తప్పనిసరి అని మండల వ్యవసాయాధికారి అక్బర్ బాష అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి రైతుసేవా కేంద్రంలో నిర్వహిస్తున్న ఈకేవైసిని ఏఓ అక్బర్‌బాష శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్‌తో కలిపి ఒక్కోక్క రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20వేలు మూడు విడతలుగా అందించనుందన్నారు. అదేవిధంగా మండలంలోని నార్లాపురం గ్రామంలో ఎఫ్ఎన్ఎస్ కింద రైతులకు 50 శాతం రాయితీపై పురుగుల మందులను పంపిణీ చేశామని ఏఓ తెలిపారు. ఈ కార్య్రకమంలో ఏఇఓ అయ్‌బార్గవ్, రైతుసేవా కేంద్రం సిబ్బంది ప్రమీలారెడ్డి, సుధీర్‌రెడ్డి, ఆర్ఎస్‌కె ఇంచార్జ్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల్లో ఆనందనం నింపిన తల్లికి వందనం



**చాగలమర్రి, జూన్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు తల్లిదండ్రులకు పిల్లల చదువు భారం కాకూడదనే ఉద్దేశంలో తల్లికి వందనం పథకం అమలు చేసింది. ఈనెల 12వ తేదీ నుంచి విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లోకి తల్లికి వందనం జమ కావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అమ్మఒడి క్రింద గతంలో ఒక విద్యార్థికే ఈ పథకం అమలవుతూ ఉండేది. ఇప్పుడు ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం అమలవుతుండటంతో ఆనందం వెలిబుచ్చుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తామని చెప్పిన మాట ప్రకారమే ఈనెల 12న తల్లికి వందనం అమలుపరుచడంతో ఇద్దరు ఉన్నా, ముగ్గురు ఉన్నా తల్లుల ఖాతాలో డబ్బు జమకావడంతో విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తాతయ్యకు అభినందనలు తెలియజేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన ఎస్‌సి అయిన దానంకు ముగ్గరు సంతానం ఉండటంతో ముగ్గరికి తల్లికి వందనం బ్యాంకు ఖాతాలో జమకావడంతో ఎంతో ఆనందపడ్డారు. వారు ముఖ్యమంత్రి చంద్రబాబు, మ ంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

# వైసీపీ నాయకుడు బోగోలు నాగన్న మృతి పట్ల సంతాపం



**వెలుగోడు, జూన్ 13, ప్రభాతవార్తః** వెలుగోడు మండల మోతుక్కూరు గ్రామ వైఎస్ా ్సర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోగోలు శివశంకర్‌నాయుడు తండ్రి బోగోలు నాగన్న (80) మృతి పట్ల పార్ ్టలకతీతంగా రాజకీయనాయకులు పార్థివదేహాన్ని సందరి ్శంచి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ సమన్వకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, బాలాజీ విద్యాసంస్థల అధినేత వెంకటస్వామి, గోపవరం పుల్లయ్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులుదేశం తిరుపం రెడ్డి, మోతూ ్కరు గ్రామ వైసీపీ నాయకులు మృతిపట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. మృతుడు బోగోలు నాగన్న, తన రాజకీయ ప్రస్థానంలో మోతుక్కూరు గ్రామపంచాయితీ వార్డు మెంబర్‌గా, సర్పంచ్‌గా, సింగిల విండో వైస్ చైర్మన్‌గా ఎన్నికై ప్రజలకు సేవలు అందించి మన్ననలు పొందారన్నారు.

# చిన్నారులు, మహిళలపై జరిగే దాడులపై అప్రమత్తంగా ఉండండి



**సంజామల, జూన్ 13,ప్రభాతవార్తః** సంజామలలో మహిళలు, చిన్నారులపై జరిగే దాడులపై జాగ్రత్తగా ఉండాలని శక్తి టీమ్ సిఐ గౌతమి అన్నారు. సంజామల మండలపరిధిలోని ఆకుమల్ల గ్రామంలో మహిళలతో మహిళా ఎస్ఐ నగినితో కలిసి సిఐ గౌతమి మహిళలకు, సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు మహిళలపై జరుగుతున్న దాడులపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సిఐ గౌతమి మాట్లాడుతూ మహిళా విద్యార్థులు చదువుపట్ల శ్రద్ధ వహించి ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. యువతుల పట్ల ఏవరైనా చేడుగా ప్రవర్తిసే వెంటనే తమ తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. మహిళలకు ఏదైదా అపద వస్తే శక్తి యాప్ ద్వారా సమాచారం అందిస్తే క్షణాల్లో మీముందుంటామన్నారు. బాలికలు సెల్‌ఫోన్ల వాడకాన్నిపూర్తిగా తగ్గ ్ంచాలన్నారు. సెల్‌ఫోన్ ద్వారా సైబర్ నేరగాళ్ళ చేతిలో నష్టపోయే అవకాశం ఉందన్నారు. మహిళలపై దాడులకు పాల్పడితే కఠిన చట్టాలున్నాయని సిఐ పేర్కొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి

: ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధించిన ఆలూరు కోర్టు




**ఆలూరు రూరల్, జూన్ 13, ప్రభాతవార్త:** జిల్లా ఎస్‌పి, పత్తికొండ డిఎస్‌పి ఉత్తర్వుల మేరకు ఆలూరు సిఐ పర్యవేక్షణలో ఆలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు జరిపి పట్టుబడిన వాహనదారులను శుక్రవారం ఆలూరు కోర్టులో హాజరుపరిచారు. జడ్జి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి ఒక్కొక్కరికి రూ. 10వేలు జరిమానా విధించినట్లు ఆలూరు సిఐ రవికుమార్‌రెడ్డి, ఎస్ఐ మహబుబ్‌బాషలు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుశిక్ష, భారీ జరిమానా తప్పదని వారు హెచ్చరించారు.

# వెలుగోడు మండల వ్యవసాయ అధికారినిగా స్వాతి



**వెలుగోడు, జూన్ 13, ప్రభాతవార్తః** వెలుగోడు మండల వ్యవసాయ అధికారినిగా స్వాతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వెలుగోడు మండల ఏవోగా పనిచేస్తున్న పవన్ కుమార్‌ను బండిఆత్మకూరుకు, బండిఆత్మకూరలో పనిచేస్తున్న స్వాతిని వెలుగోడు మండలానికి జిల్లా ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. రైతులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.

# యోగా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ నరసింహులు



**కొలిమిగుండ్ల, జూన్ 13,ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గుహాల వద్ద శుక్రవారం ఆర్డిఓ నరసింహులు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉంటారని అందువల్ల ప్రతిఒక్కరు యోగా చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డిఎల్డ్ఓ నరసింహారెడ్డి, డోన్ టూరిజం పిడి సత్యనారాయణ, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఎలక్ట్రికల్ ఎస్ఈ అవుకు, ఎంపీడిఓ వెంగన్న, ఎమ్మార్వో శ్రీనివాసులు, మెడికల్ అఫీసర్లు, మండల అధికారులు, గ్రామస్థాయి అధికారులు, పొదుపు మహిళలు, పంచాయితీ కార్యదర్శులు, విఆర్వోలు, పురుషులు, విద్యార్థులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ ఎంపీడిఓగా ఎస్ నూర్జహన్



**ఆళ్లగడ్డ, జూన్ 13, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ ఎంపీడిఓగా ఎస్ నూర్జహన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం ఎంపీడిఓగా విధులు నిర్వహిస్తున్న ఎస్ నూర్జహన్ బదిలీల్లో భాగంగా ఆళ్లగడ్డకు వచ్చారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ మండల సిబ్బంది సహకారంతో ఆళ్లగడ్డ అభివృద్ధికి కృషిచేస్తా అన్నారు. మండల పరిధిలోని సచివాలయాల సిబ్బంది మండల సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలన్నారు. సమయ పాలన పాటించని సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పనిగంటలు పెంచడం శ్రమదోపిడీకి పరాకాష్ఠ

**-ఎఐటియుసి నాయకులు**




**కర్నూలు, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** కార్మికుల పనిగంటలు పెంచడం శ్రమదోపిడీకి పరాకాష్ఠ అని ఎఐటియుసి నాయకులు అన్నారు. శుక్రవారం పనిగంటలు పెంచాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కర్నూలు కలెక్టరు కార్యాలయం ముందు మహిళా సమాఖ్య, ఎఐటియుసి నగర సమితుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈధర్నాకు ఎఐటియుసి నగర కార్యదరి ్శ చంద్రశేఖర్, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వి.భారతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎస్.గిడ్డమ్మలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి 8గంటల నుంచి 12గంటలు పని గంటలు పెంచడంతో పాటు రాత్రి వేళల్లో మహిళా కార్మికులతో పనిచేయాలని నిర్ణయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకి స్తున్నామన్నారు. ఒక కుటుంబం జీవించడానికి వివిధ నిపుణుల సిఫారసు మేరకు రూ.36వేలు జీతం చెల్లించాల్సి ఉండగా రూ.10వేలు, రూ.15వేలు ఇస్తూ కార్మికుల కడుపుకొడుతున్న తరుణంలో పనిగంటలు పెంచడం కార్మికులను మరింత ఇబ్బంది పెట్టడమేనన్నారు. ఇప్పటికే నిత్యావసరాలు, గ్యాస్, పెట్రోలు ధరలు పెరగడంతో ప్రజలు పిల్లల చదువులకు, ఆసుపత్రులు వెళ్లడానికి ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. చాలీచాలనీ జీతాలతో కుటుంబపోషణ భారమైంద న్నారు. పనిగంటలు పెంచే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసుకోవాలని డిమాండు చేశారు. పనిగంటలు పెంచడం వల్ల కార్మికులు మరింత దారిద్ర్యంలోనికి వెళతారన్నారు. కార్మిక వ్యతిరేకం గా అమలు చేసిన అన్ని నిర్ణయాలను ఉపసంహరించుకోకపోతే భవిష్యత్తులో భారీ ఆందోళనలకు సిద్ధమవుతామని వారు హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నగర అధ్యక్షులు బి.వెంకటేష్, రంగనాయకులు, ఎ.ఈశ్వర్, నాగరాజు, శ్రీనునాయక్, నల్లన్న, టి.రామాంజనేయులు, కురువక్రిష్ణ, కర్నూలు నగరం మహిళా సమాఖ్య నగర అధ్యక్ష, కార్య దర్శులు వి.భారతీ, నాగేంద్రమ్మ, సులోచనమ్మ, వెంకటేశ్వరమ్మ, నాగేశమ్మ, రేణుక, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శరత్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు

**- సల్లానాగరాజుయాదవ్**



**చాగలమర్రి, జూన్ 13, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నదని నంద్యాల జిల్లా బిసిసెల్ స్పోక్‌పర్సన్ సల్లానాగరాజుయాదవ్ పేర్కొన్నారు. మండలకేంద్రమైన చాగలమర్రి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ ఆదేశాలమేరకు తెలుగుదేశం పార్టీ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాప్రభుత్వం మంచి ప్రభుత్వం అంటూ నినాదాలు చేసి సల్లానాగరాజు ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రాగానే వృద్దులకు రూ.3వేల పెన్షన్‌ను రూ.4వేలు చేసి ప్రతినెల 1న అందజేస్తున్నదన్నారు. రాష్ట్రరాజధాని అమరావతిని అభివృద్ధిలో పరుగులు పెట్టించి పోలవరం నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా లబ్దిదారుల ఎంపిక చేసి పేదలకు పథకాలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అంతర్గత రోడ్డుతో పాటు హైవేరోడ్లు మెరుగుపరచడం, సూపర్ సిక్స్‌లో భాగంగా విద్యార్థులు తల్లుల ఖాతాలో తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.13వేలు అందించారన్నారు. ఇలాంటి అనేక సంక్షేమపథకాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం అధ్యక్షులు టైలర్‌బాష, బషీర్, వీరయ్య, కాశ్మీర్ ఓబులేసు, రసూల్, వెంకటయ్య, శంకర్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిష్టు పార్టీ బలోపేతమే ధ్యేయం




**కోడుమూరు, జూన్ 13, ప్రభాతవార్త ః** భారత కమ్యూనిష్టు పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడమే ధ్యేయమని కోడుమూరు సిపిఐ శాఖాధిపతులు స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని వర్కూరు గ్రామంలో గ్రామ స్థాయి సిపిఐ మహాసభను ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో సిపిఐ ప్రతినిధులు బి.రాజు, బి.క్రిష్ణ, రాముడు, శేషుకుమార్లు మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ నుంచి ప్రజలమన్నలను పొందుతున్నారు. ఊరురా సిపిఐ పార్టీని తీసుకుపోతూ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి కార్యకర్తలంతా సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. త్వరలో నియోజకవర్గ స్థాయిలో జరిగే సిపిఐ మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఈ మహానాడు సభల సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ శాఖ కార్యవర్గాల ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా వర్కూరు సిపిఐ శాఖ కార్యదర్శిగా మునుస్వామి, సహాయకార్యదర్శిగా గోవిందుతో పాటు మరో తొమ్మిది మందిని కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు రంగస్వామిలు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ

**రుద్రవరం, జూన్ 13, ప్రభాతవార్త:**




మండలంలోని చిన్నకంబలూరు గ్రామసచివాలయాన్ని శుక్రవారం రుద్రవరం ఎంపిడిఓ భాగ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో ఆమె సమావేశం ఏర్పాటుచేశారు. మనమిత్ర క్యాంపెయిన్ సర్వే, హోస్ ఓల్డ్ జియో ట్యాగింగ్ సర్వే, ఆధార్ లేని పిల్లల వివరాలు, వాహనమిత్ర ఆధార్ సీడింగ్, పిజిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్, ఉద్యోగుల మూవ్‌మెంట్ రిజిష్టర్, పెండింగ్ ఇకెవైసి, అంతర్జాతీయ యోగా రిజిస్ట్రేషన్లు, తదితర వాటిపై వివరాలను తెలుసుకున్నారు. సర్వేలను ఎలా నిర్వహిస్తున్నారన్నది తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి నిర్వహణపై ఎంపిడిఓ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షాహినూర్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది నవీన్‌కుమార్‌రెడ్డి, పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన హేమలత

**: రైతు సమస్యలను పరిష్కరించే విదంగా కృషి చేస్తా**
**: ఖరీఫ్ సాగులో రైతన్నలకు అన్ని విదాలుగా వ్యవసాయశాఖ సేవలు**
**: గ్రామీణ ప్రాంత రైతులు వర్షాలకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలి**

**ఆత్మకూరు, జూన్13, ప్రభాతవార్త:**



ఖరీఫ్ సాగులో రైతన్నలకు అన్ని విదాలుగా వ్యవసాయశాఖ సేవలు అందించే విదంగా ముందుంటామని ఆత్మకూరు మండల వ్యవసాయశాఖ అధికారిణి హేమలత అన్నారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో అధికారిణిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల రైతులు ఖరీఫ్ సీజన్‌లో సాగు చేస్తున్న పంటలను వర్షాలకు అనుగునంగా వేసుకోవాలని తెలిపారు. రైతుల సమస్యలు ఏవైన ఉంటే తమ దృష్టికి తీసుకోని రావాలని చెప్పారు. ప్రస్తుతం మండలంలో అధికారుల బదిలీలు జరుగుతున్న నేపధ్యంలో ఆత్మకూరు మండల వ్యవసాయశాఖ అధికారిణిగా బాధ్యతలు చేపట్టడం జరిగిందని వివరించారు. రైతుల కోసం వ్యవసాయశాఖ అధికారులు గ్రామాలలో రైతు కేంద్రాల ద్వారా తమ సిబ్బందితో సేవలు అందించే విదంగా ముందుంటామని తెలిపారు. రైతులకు కావాల్సిన సబ్సిడి విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం నుంచి వచ్చిన వెంటనే అందిస్తామని తెలిపారు.

# తహసీల్దార్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**హాలహర్వి, జూన్13, ప్రభాతవార్త;** హాలహర్వి మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణను శుక్రవారం ఎమ్మార్పీఎస్ పత్తికొండ డివిజన్ అధ్యక్షుడు గూళ్యం యల్లప్ప, మండల కన్వీనర్ రామిరెడ్డి, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తహసీల్దార్‌కు ఎమ్మార్పీఎస్ నాయకుడు యల్లప్ప నాయకులు పూలమాలలు వేసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సమస్యలు ఏవైనా ఉంటే తమదృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# రీ సర్వే ద్వారా వచ్చిన సమస్యలను పరిష్కరిస్తాం

**- తహసీల్దార్ వెంకటరమణ - తిరుపాడులో రీ సర్వేపై గ్రామసభ**




**గడివేముల, జూన్13, ప్రభాతవార్త;** మండలంలోని తిరుపాడు గ్రామంలో రీ సర్వేపై వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని తిరుపాడు గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. రైతులందరికీ రీ సర్వేలో వచ్చిన భూ విస్తీర్ణం9(2) నోటీసులో కనబరచడమైనదని, సదరు వివరాలను సరి చూసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే ఉప తహసీల్దార్ హరికృష్ణ, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# హాలహర్వి మండల వ్యవసాయాధికారిగా వేదానంద

**- రైతులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తా - నూతన ఏఓ వేదానంద**

**హాలహర్వి, జూన్13, ప్రభాతవార్త;**



హాలహర్వి మండల వ్యవసాయ అధికారి(ఏఓ)గా వేదానంద శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న శివశంకర్ ఎమ్మిగనూరుకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఎమ్మిగనూరు వ్యవసాయాధికారిగా పనిచేస్తున్న వేదానందను బదిలీ చేశశరు. ఈ సందర్భంగా ఏఓ వేదానంద మాట్లాడుతూ మండలంలోని రైతులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# తహసీల్దార్‌ను కలిసిన వైఎస్సార్సీపీ నాయకులు



**హాలహర్వి, జూన్13, ప్రభాతవార్త;** హాలహర్వి మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణను శు క్రవారం వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వైఎస్సార్సీపీ నాయకులు పూలమాలలు వేసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సమస్యలు ఏవైనా ఉంటే తమదృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, నాయకులు కృష్ణమూర్తి, దిబ్బలింగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మిత్ర కిట్ల పంపిణి



**కొత్తపల్లె, జూన్ 13, ప్రభాతవార్తః** మండలంలోని కొక్కెరంచ, ఎంపీయుపి పాఠశాల నందు కూటమి ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణణ్ విద్యార్థి మిత్ర కిట్లను టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి విద్యార్థులకు అందజేశారు. పంపిణిచేసిన మిత్ర కిట్లను ఆయన పరిశీలించారు. అందించిన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బూట్‌లు సాక్సులు, డిక్షనరీలు, బ్యాగులు, బెల్టులు, సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ పాఠ్యపుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ స్వాములు, ప్రధానోపాధ్యాయులు పుష్పావతమ్మ పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పు పట్ల నాయకుల హర్షం



**ఆదోనిలీగల్, జూన్13, ప్రభాతవార్త;** 2018 సెప్టెంబర్ 13వ తేదీన ఆదోని పట్టణంలోని భీమాస్ సర్కిల్‌లో ఆటోలతో ర్యాలీ చేసిన సీపీఎం, సీపీఐ, వైఎస్సార్సీపీ నాయలపై పోలీసులు అప్పట్లో కేసులు నమోదు చేశారు. ఆ కేసు తుది విచారణ శుక్రవారం కోర్టులో జరిగింది. ఈ కేసును కోర్టు కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. 20 మంది ఆటో డ్రైవర్లు, ఆరుగురు నాయకులపై అప్పట్లో పోలీసులు పెట్టిన కేసులు కొట్టి వేశారని ఆటో యూనియన్ నాయకులు మహబూబ్‌బాషా, దిలీప్, గడిగే వెంకటేశ్వర్లు, బోయ వీరేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, సీపీఐ నాయకులు వీరేష్, వైఎస్సార్సీపీ జైభీమ్ సాయిరామ్, మునిస్వామలపై కేసును జడ్జి గారు కొట్టి వేసి తీర్పునివ్వడం సంతోషంగా ఉందన్నారు. అప్పట్లో తాము శాంతియుతంగా ఆటో ర్యాలీ చేస్తే తమపై తప్పుడు కేసులు బనాయించారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జడ్జికి వారు కృతజ్ఞతలు తెలియజేశరు.

# అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం బాధాకరం

**- నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ జనరల్ సెక్రటరీ బెస్త గోవిందరాజులు**

**ఆలూరు, జూన్13, ప్రభాతవార్త;** అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో 265 మంది మృత్యువాత పడడం తనను ఎంతో కలిచి వేసిందని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ జనరల్ సెక్రటరీ బెస్త గోవిందరాజులు పేర్కొన్నారు. ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం చాలా బాధాకరమని వాపోయారు. ప్రమాదంలో మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి ఆత్మకు శాంతికలగాలని ప్రార్థించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృత్తంగాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితా కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపీపీ

**- రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి**



**దేవనకొండ, జూన్13, ప్రభాతవార్త;** దేవనకొండ మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రామాంజనేయులను శుక్రవారం మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, మాజీ సింగిల్‌విండో ప్రెసిడెంట్ అలారుదిన్నె మల్లయ్య, కాకర్ల శాంతికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో నెలకొన్న రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సమస్యలు ఉన్న వారు నేరుగా తనదృష్టికి తీసుకురావాలన్నారు. మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.

# ఘనంగా పునీత అంతోని వారి పండగ వేడుకలు

**- బోర్డింగ్ కరస్పాండెంట్ ఫాదర్ జాన్ డేవిడ్ ఆధ్వర్యంలో వేడుకలు**

**ఆదోనిలీగల్, జూన్13, ప్రభాతవార్త;**



రోమన్ కతోలిక సంస్థలు ప్రపంచవ్యాప్తంగా అద్భుత వరాలు కలిగిన పునీత అంతోని వారీ ఆధ్యాత్మిక జీవితం ప్రపంచ మానవాళికి ఆదర్శప్రాయమని పి.జాన్ డేవిడ్ అన్నారు. శుక్రవారం ఆదోని పట్టణ శివారులోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న సెయింట్ అంతోనీ వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ పోర్చుగల్ దేశంలో జన్మించిన కతోలిక పునీతుడు అత్యంత విశ్వాసుడు అయిన పునీత పాదువాపురి అంతోనీ వారు ఆధ్యాత్మిక శక్తి అద్భుతమైనదని వర్ణించారు. ఆయన ప్రపంచ కతోలిక సంస్థలకు ఆదర్శ ప్రాయుడన్నారు. ఆయన జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని కతోలిక గురువులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డయాసిస్ గురువు రెవరెండ్ ఫాదర్ ఎం.ఆలప్రవీణ రెడ్డి, ఫాదర్ సంజీవ్, రామదుర్గం విచారణ గురువు జోసఫ్, పత్తికొండ విచారణ గురువు జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# అక్రమంగా మద్యం తరలిస్తే కేసులు నమోదు చేస్తాం

**- ఎక్సైజ్ సీఐ సైదుల్ హెచ్చరిక**

**ఆదోనిలీగల్, జూన్13, ప్రభాతవార్త;**



అక్రమంగా ఎవరైనా కర్ణాటక మద్యం, నాటుసారా తరలించినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని ఆదోని ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ హెచ్చరించారు. శుక్రవారం పెద్దతుంబళం గ్రామంలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్న నక్కల సునీల్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, సదరు వ్యక్తి వద్ద నుంచి 120 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. అదే గ్రామానికి చెందిన మద్యం సరఫరాదారుడు అయిన నక్కల సురేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. కర్ణాటక మద్యం, నాటుసారాపై ఉక్కుపాదం మోపుతామని, ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# నంద్యాల అటవీరేంజ్‌లో.. విచ్చలవిడిగా వేట

**– యథేచ్ఛగా ఇసుక తరలింపు**
**– కోసిన మొద్దులకు గుర్తులతో సరిపెట్టుకున్న అటవీ అధికారులు**



**నంద్యాల, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి :**
నంద్యాల అటవీరేంజ్ పరిధిలో క్రింది స్థాయిలో అధికారులు విధినిర్వహణను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తునాయి. విచ్చలవిడిగా వేట కొనసాగుతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహానందిలో ప్రతిరోజు పాలేరువాగు నుంచి ఇసుక తరలిస్తున్నా ప్రశ్నించేవారు లేరు. తెలుగుగంగ సమీపంలో గాంధీ విగ్రహం ఎదురుగా అటవీజంతువులను వేటాడేం దుకు అమర్చిన విద్యుత్ వైర్లు అధికారులకు కనిపించడంలేదా అనే ప్రశ్నలు ఉదయి స్తున్నాయి. అటవీసంపద అయిన చెట్లు, వెదురు, తదిఇతర వాటిని అటవీప్రాంతం లోనే కోసి చిన్నదుంగలుగా చేసుకుని యథేచ్ఛగా తరలించి కొందరు లబ్దిపొందు తున్నారు. బగ్గిరోడ్డు సమీపంలోని పొలంలో నిర్మాణంలో ఉన్న గోడకు పాలేరువాగు గుండ్రాళ్లు తరలించారు. ఇంత జరుగుతున్నా పట్టించుకోకపోవడంతో ఒక అంగీకారానికి వచ్చినట్లు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఏదీఏమైనా సంబంధిత అధికారులు పెద్దగా పట్టించు కోకపోవడంతో ప్రజలు పలుఅనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నామమాత్రంగా దాడులు నిర్వహిస్తూ కోసిన మొద్దులకు గుర్తులు వేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి.

# బీసీ రాజారెడ్డి ఔదార్యం..!



**: మానవత్వం చాటుకున్న బీసీ రాజారెడ్డి**
**: రోడ్డు ప్రమాద బాధితులను కర్నూలు ఆసుపత్రికి తరలింపు..**



**బనగానపల్లె రూరల్ జూన్ 13 ప్రభాతవార్త:**
బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి రోడ్డు ప్రమాద బాధితులను తమ సొంత నిధులతో కర్నూలుకు తరలించి మానవత్వం చాటుకున్నారు. ఈ మేరకు బనగానపల్లె పట్టణానికి చెందిన నాగరాజు, అతని సోదరుడు వెంకటరాముడులు మోటార్ సైకిల్ పై బనగానపల్లె నుంచి లింగంబోడు గ్రామానికి వెళుతుండగా మోటార్ సైకిల్ ను కారు ఢీకొనింది. ఈ ఘటనలో వెంకటరాముడు , నాగరాజులు గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. వైద్యాధికారులతో మాట్లాడి తమ సొంత నిధులు వెచ్చించి మెరుగైన చికిత్స కోసం వారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించేందుకు ఏర్పాట్లు చేసి మానవత్వం చాటుకున్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# ప్రజా సేవలో మేము సైతం...


**: గుడిసె అది కృష్ణమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో.**



**ఆదోని రూరల్ జూన్ 13 ప్రభాతవార్త :**
ప్రజా సేవలో మేము సైతం అంటూ టీడీపీ నాయకుడు కొండాపురం శ్రీనివాస్ ఆది గుడిసి కృష్ణమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదోని మండలం లోని పెద్దతుంబలం నందు ఎరువక పండుగ పురస్కరించుకొని ఎదుల బండి పొట్టిలలో ఈరోజు ఉదయం ఆదోని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ ఆదేశాల మేరకు గుడిసె ఆది కృష్ణమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో విజేతలకు బహుమతి 5000.00 రూపాయలు ను సజ్జలగూడం సంట్టేన్న టీడీపీ నాయకుడు కొండాపురం శ్రీనివాస్ నరసప్ప చేతులమీదుగా ఇవ్వడం జరిగినది లు ఈ కార్యక్రమానికి నిర్వహించారు టీడీపీ నాయకుడు కొండాపురం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కోసమే మా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు రాబోయే రోజులలో కూడా ప్రజల అవసరాల దృష్టిపెట్టుకొని ప్రజలకు నిరంతరం గుడిసె ఆది కృష్ణమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని శ్రీనివాస్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పెద్దతుంబలం టీడీపీ నాయకులు టీడీపీ ఎస్సీ నాయకుడు బెచ్చిగేరి ఈరన్న నాగరాజు రాంంజినేయుల్లు వీరేష్ నరసప్ప రామదాసు జె మాదాలపురంయ్యి యానుముల ఈరన్న కార్యక్రమం నిర్వహించారు మొదలగు టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్**



**ఆలూరు, జూన్13, ప్రభాతవార్త;**
ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

# రైతుసమస్యల పరిష్కారానికి పెద్దపీట..!

**– నంద్యాల మార్కెట్‌యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు**

**నంద్యాల, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**
రైతులకు ఏ సమస్య పరిష్కారానికి కృషి చేసేందుకు ఎల్లవేళలా సిద్దంగా ఉంటానని నంద్యాల మారె ్కట్‌యార్డు చైర్మన్ గుంటుపల్లిహరిబాబు అన్నారు. చైర్మన్‌కు కార్యాలయ సిబ్బంది శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తానన్నారు. రైతుసంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తనకు పదవీరావడం బాధ్యతను మరింత పెంచిందన్నారు. తనపై పార్టీపెద్దలు ఉంచిన అపారనమ్మకాన్ని వమ్ముచేయకుండ రైతులకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ అవకాశం కలి ్పంచిన రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు, మంత్రులు నారాలోకేష్‌కు, టిడిపి నాయకులకు, అధికారులకు శ్రేయోభిలాషులకు రుణపడి ఉంటానని గుంటుపల్లిహరిబాబు తెలిపారు.



# జగన్మోహన్ రెడ్డికి మహిళలంటే గౌరవం లేదు..!

**: సాక్షి టీవీలో డిబేట్‌లను బహిష్కరించాలి ..**
**: టీడీపీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన తెలుగు మహిళలు**



**కర్నూల్ హాస్పిటల్ జూన్ 13 ప్రభాతవార్త :**
రాష్ట్ర మహిళలపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం గౌరవం లేదని తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు మండిపడ్డారు. నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట సర్కిల్ లో మహిళలు నిరసన తెలిపారు. సాక్షి టీవీలో డిబేట్‌లను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మానవహారం నిర్వహించారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానెల్‌లో అసభ్యకరంగా మాట్లాడిన విషయంపై జగన్ ఇంతవరకు ఖండించలేదన్నారు. సాక్షి ఛానెల్‌లో నిర్వహించిన అసహ్యకరమైన డిబెట్‌ను సుప్రీంకోర్టు సమర్ధించలేదన్నారు. కొమ్మినేనికి బెయిల్ వచ్చిందని సంబరపడిపోతున్నారని, అయితే సుప్రీంకోర్టు ఎక్కడా కొమ్మినేని శ్రీనివాసరావు తప్పు చేయలేదని చెప్పలేదని పేర్కొన్నారు. వేలాది మంది ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపైకి వచ్చి ఆ వ్యాఖ్యను తప్పుబడుతుంటే.. జగన్ మాత్రం మద్దతు పలకడం సిగ్గుచేటు అన్నారు. కొమ్మినేనికి సుప్రీంకోర్టు ఇచ్చింది కండిషన్ బెయిల్ మాత్రమే అనేది గుర్తుపెట్టుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం రాష్ట్ర మహిళల పట్ల అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన వారికే మద్దతు పలుకుతునారన్నారు. మహిళలంటే జగన్‌కు చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ఈ అహంకార దోరణిని గమనిస్తున్నారని చెప్పారు. జగన్ ఇప్పటికైనా మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం కరపత్రాలను రోడ్డుపై పోసి నిప్పు పెట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రమణమ్మ, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు మారుతి శర్మ, మహిళ నేతలు శాంతమ్మ, రాధమ్మ, రేష్మ , ఆయాత్, జనసేన నాయకురాలు అనిత, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, టిడిపి బూత్ ఇంచార్జీలు, పాల్గొన్నారు.

# ఆత్మకూరు ఎక్సైజ్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఇరిగెల మోహన్‌రెడ్డి


**: నల్లమల అటవీ ప్రాంతంలో నాటుసారా నిర్మూలన చేయడమే లక్ష్యం**
**: ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటుసారా, బెల్టుషాఫ్‌ల నియంత్రణపై ఉక్కుపాదం**
**: గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా నిర్మూలన రహితం చేసేందుకు నవదోయం**
**: ఎక్సైజ్ అధికారులకు ప్రజలు సహకరిస్తే మా విధులు నిర్వహిస్తాం**



**ఆత్మకూరు, జూన్13, ప్రభాతవార్త:**
ఎక్సైంజ్ సర్కిల్ పరిధిలో నాటుసారా బెల్టుషాఫ్‌ల నియంత్రణపై ఉక్కుపాదం మోపకతప్పదని ఆత్మకూరు ఎక్సైంజ్ సిఐ ఇరిగెల మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎక్సైంజ్ కార్యాలయంలో బదిలీలో భాగంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా నిర్మూలన ఎక్సైంజ్ అధికారుల లక్ష్యమని వివరించారు. ముఖ్యంగా ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని వెలుగోడు, శ్రీశైలం, సున్నిపెంట, పాములపాడు, కొత్తపల్లి, ఆత్మకూరు మండల పరిధిలోని సిద్దాపురం గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా నిర్మూలన రహితంను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టానాత్మకంగా నవదోయ 0.2 కార్యక్రమం చేపట్టిందని తెలియజేశారు. ఎక్కడ బడితే అక్కడ మద్యం మాఫియా కొనసాగిస్తూ గ్రామాలలో నాటుసారా, బెల్టుషాప్‌లు విక్రయాలు జరిపితే కఠినమైన చర్యలు తీసుకోకతప్పదని ఘాట్‌గా హెచ్చరించారు. యువత గ్రామీణ పట్టణ ప్రజలు మద్యానికి బానిసలుగా మారీ తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో నాటూసారా విక్రయాలు, బెల్టుషాప్‌ల విక్రయాలు జరిగిన వెంటనే ఎక్సై ్సంజ్ అధికారులకు సమాచారం అందించే విదంగా ప్రజలు స్వచ్చందంగా ముందుకు రావాలని తెలిపారు. నాటుసారా తయారి కేంద్రాలపై ప్రత్యేక దాడులు చేసేందుకు సిద్దమవుతున్నామని తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు నాటుసారా నిర్మూలన చేసి స్వచ ్ఛందంగా వారి భవిష్యత్ కాపాడుకోవాలని అన్నారు. ఏదైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకోని వస్తే వాటిని పరిష్కరించే విదంగా ఎక్సై ్సంజ్ అధికారుల పనితీరు ఉంటుందని మీడియా సమక్షంలో తెలియజేశారు.

# ఆర్‌టిసి బస్టాండ్ కాంప్లెక్సులో విద్యుత్ సర్క్యూట్‌తో భారీ అగ్నిప్రమాదం

**: సుమారు రూ.2లక్షల బేకరి వస్తువులు దగ్ధం**
**: ప్రభుత్వం ఆదుకోవాలంటున్న బాధితుడు రమేష్ నాయక్**
**: శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం**



**ఆత్మకూరు, జూన్13, ప్రభాతవార్త:**
తెల్లవారుజామున ఆత్మకూరు ఆర్‌టిసి బస్టాండ్ కాంప్లెక్సులో విద్యుత్ సర్క్యూట్‌తో భారీ అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుడు రమేష్ నాయక్ ప్రభుత్వం తమను ఆదుకోవాలని మీడియా ముందు వాపోయారు. శుక్రవారం తెల్లవారుజామున ఈ అగ్ని ప్రమాదం జరగడంతో దాదాపు రూ.2లక్షలు విలువ చేసే బేకరి వస్తువులు దగ్దమైన్నట్లు తెలిపారు. అప్పు చేసి బాధితుడు రమేష్ నాయక్ తమ కుటుంబ పోషణ కోసం ఆర్‌టిసి బస్టాండ్‌లో ఓ దుఖాణం బాడిగకు తీసుకోని అందులో బిస్కెట్, కురెకురెలు, వాటర్ బాటిళ్లు తదితర బేకరి వస్తువులను విక్రయాలు జరుపుకోని తమ జీవనం కొనసాగించేవారు. రాత్రి సమయం ముగిసిన తర్వాత షాఫ్ బంద్ చేసి ఇంటికి వెళ్లిన తర్వాత షాక్ సర్క్యూట్‌తో మంటలు వచ్చిన విషయం గమనించిన ప్రయాణికులు షాప్ ఓనర్‌కు, పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటన స్థలాని చేరుకోని అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్‌తో మంటలను ఆదుపుచేశారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం ప్రభుత్వ చెల్లించే విదంగా చొరవ తీసుకోవాలని రమేష్‌నాయక్ మీడియా ముఖంగా అధికారులను కోరారు.



# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీ..

**: నగరపాలక మేయర్ బి.వై. రామ య్య..**
**: 27 తీర్మానాలకు స్థాయి సంఘం ఆమోదం ..**
**: రూ.7.42 కోట్లతో అభివృద్ధి పనుల ఖర్చు గ్రీన్ సిగ్నల్ నగరపాలక సంస్థ;**



**కర్నూల్ మున్సిపాలిటీ జూన్ 2 ప్రభాతవార్త :**
శుక్రవారం నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. మేయర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబు, సభ్యులు, అధికారులు హాజరయ్యారు. మొత్తం 27 తీర్మానాలు, రూ.7.42 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు జుబేర్, యూనూస్, విక్రంసింహా రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, తదితరులు పాల్గొన్నారు.

# యాపిల్ ల్యాబ్ ను తనిఖీ చేసిన డిప్యూటీ డి. ఎం.అండ్.హెచ్.ఓ

**: యాపిల్ డయాగ్నోస్టిక్‌కు అన్ని అనుమతులు ఉన్నాయి**



**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 13 ప్రభాతవార్త :**
ఎమ్మిగనూరు పట్టణంలోని యాపిల్ ల్యాబ్ ను శుక్రవారం ఆదోని డిప్యూటీ డీ. ఎం. అండ్. హెచ్. వో సత్యవతి తనిఖీ చేశారు. 24/05/2025 వ తేదిన జిల్లా అధికారులు యాపిల్ ను తనిఖీ చేసి ట్రేడ్ లైసెన్స్, ఫాథలజీ సర్టిఫికేట్, బయో మెడికల్ సర్టిఫికేట్ లు లేవని యాపిల్ ల్యాబ్ అధినేత అధికారుల తనిఖీలు సమయంలో అందుబాటులో లేకపోవడంతో షోకాజ్ నోటీసు సిబ్బందికి ఇవ్వడం జరిగింది. దీంతో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ సత్యవతి తనిఖీలు నిర్వహించారు. ఇందులో అన్ని శాఖలకు సంబంధించిన అనుమతి పత్రాలను డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ కు అందచేయడం జరిగింది. రికార్డులను పరిశీలించి ల్యాబ్ లో ఉన్న ధరల పట్టికను, ల్యాబ్ పరికరాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాపిల్ డయాగ్నోస్టిక్ సెంటర్ కు సంబంధించి రికార్డులు పూర్తి స్థాయిలో పరిశీలించడం జరిగిందని, ఈ డయాగ్నోస్టిక్ సెంటర్ కు అన్ని అనుమతులు ఉన్నాయన్నారు. ఎమ్మిగనూరు లో ఉన్న రక్త పరీక్ష కేంద్రాలు, ప్రైవేట్ హాస్పిటల్స్, స్కానింగ్ సెంటర్ల యాజమాన్యం అన్ని శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రెన్యూవల్ చేయించుకోలేని వారు కూడ రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఈనెల 15న ఉమ్మడి కర్నూలు జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్‌గా నాగేశ్వరరావుయాదవ్ ప్రమాణస్వీకారం

**నంద్యాల జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**
ఉమ్మడి కర్నూలు జిల్లా మార్కెటింగ్ సొసైటీ డిసిఎంఎస్ చైర్మన్‌గా వై.నాగేశ్వరరావు ఈనెల 15న ఉదయం నంద్యాల వ్యవసాయమార్కెట్‌యార్డు నందు పదవీప్రమాణస్వీకారం చేయనున్నారు. రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాగేశ్వరరావుయాదవ్‌ను ఉమ్మడి కర్నూలు జిల్లా(కర్నూలు, నంద్యాల) డిసిఎంఎస్ చైర్మన్‌గా నియమిం చారు. ఈ ప్రమాణస్వీకారోత్స వానికి ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలు, నియోజవర్గ పార్టీ ఇంచార్జిలు, రాష్ట్ర, జిల్లా చైర్మన్లు, మాజీ మంత్రులు, మాజీ ఎంఎల్‌ఏలు, మాజీ ఎంఎల్‌సిలు హాజరుకానున్నారు.

